విశాలాంధ్ర
విజయనగరం
పేజి నెం. 8
మంగళవారం 23, సెప్టెంబర్ 2025

కాలువల్లో పూడిక తీసి సమస్యను పరిష్కరించండి

మాజీ ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి గ్రామపంచాయతీ ఏరియా డైలీ మార్కెట్ కాలువ పూడిక తీసి ఆ ప్రాంత వాసుల సమస్యలను తీర్చాలని మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పంచాయతీ సిబ్బందికి సోమవారం నాడు పట్టణ పరిధిలోని డైలీ మార్కెట్లో వర్షపు నీరు రోడ్డుపైకి వచ్చి బురద మయం కావడంతో స్థానికులు స్థానిక ఉపసర్పంచ్కు గోడు వివరించారు. ఈ మేరకు ఎంపీ బెలాన్ చంద్ర శేఖర్ పంచాయితీ సిబ్బంది ని సంఘటన స్థలానికి రప్పించి త్వరితగతిన పూడికతీతలు తీసి ఆ ప్రాంతవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు. ..

అక్రమ రిజిస్ట్రేషన్ లు రద్దు చేయాలి

మా భూములు మాకు తిరిగి అధికార పూర్వకంగా బదిలీ చేయాలి

కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన జిందాల్ నిర్వాసితులు

విశాలాంధ్ర-విజయనగరం: గత మూడు నెలలు గా జిందాల్ నిర్వాసితులు శాంతియుతంగా నిరసన చేస్తున్న విషయం అందరికి తెలిసినదే. జిల్లాకి నూతన కలెక్టర్ రావడంతో తమ సమస్యలను తమకి జరిగిన అన్యాయము గురించి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో దరఖాస్తులు సమర్పించారు. జిందాల్ నిర్వాసితులు తమ భూమిని సుమారు 18 సంవత్సరాల క్రితం జిందాల్ కంపెనీ పేరుతో ఒక కొత్త కంపెనీని ఏర్పాటు చేస్తామని,ఉద్యోగాలు ఇస్తామని,కంపెనీ లో వాటా లు ఇస్తామని నమ్మబలికి తమ కి ఇష్టం లేకుండా లాక్కొని జే ఎస్ డబ్ల్యూ (జిందాల్) అల్యూమినియం కంపెనీకి రిజిస్టర్ చేశారన్నారు.ఈ రిజిస్ట్రేషన్ మోసపూరిత పద్ధతుల ద్వారా జరిగిందని,హామీ ఇచ్చినట్లుగా కంపెనీ స్థాపించనందున, భూమి ఇప్పటికీ వారి ఉపయోగంలోనే ఉంది అని ,దానిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాము అని అన్నారు. ఈ మోసపూరిత లావాదేవీ కారణంగా వారు తమ న్యాయమైన ఆస్తిని కోల్పోయి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు.ప్రభుత్వ లేదా కేటాయించిన భూములపై మోసపూరితంగా జరిగిన రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయడానికి గౌరవ జిల్లా కలెక్టర్ కు "అధికారం" ఉందంటూ, ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ చట్టం, 1908 ప్రకారం నిబంధనలలోని రూల్ 26(కె)(ఐ)ద్వారా సంక్రమించిన అధికారం ద్వారా,ప్రభుత్వ లేదా కేటాయించిన భూమికి సంబంధించిన మోసపూరిత లావాదేవీని ఏకపక్షంగా రద్దు చేసే అధికారాన్ని ఉపయోగించి ,మోసపూరితంగా జరిగిన భూముల రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి గౌరవ కలెక్టర్ గారు తహశీల్దార్ ను ఆదేశించాలి అని కోరుతూ ఫిర్యాదు సమర్పించారు.మరో పక్క భూములు తీసుకుని ,ఉద్యోగాలు ఇస్తాము ,కంపెనీ లో వాటా లు ఇస్తాము మరియు అన్ని వసతుల తో కూడిన అర్ అండ్ అర్ కాలని ఇస్తామని మోసం చేసారు అని తెలిపారు. భూమి తీసుకున్న తర్వాత కంపెనీ వారు ఎప్పుడూ రాలేదని నాటి నుండి నేటి వరకు భూములు తమ ఆధీనం లో ఉన్నాయి అని తాము సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. 2023లో జీ.ఓ. నెం.14 ప్రకారం మా భూములను ఎం ఎస్ ఎం ఈ పార్క్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు బదిలీ చేశారు అంటూ ఆరోపించారు. జిందాల్ అల్యూమినియం కంపెనీ కొరకు అని తీసుకున్న భూమి చట్ట విరుద్ధంగా ప్రజాభిప్రేయ సేకరణ చేయకుండా, గ్రామ సభలు జరపకుండా, ఎం ఎస్. ఎం. ఈ పార్క్ కొరకు బదిలీ చేసారు అని తెలిపారు. ఇవన్నీ తమ సమ్మతి లేకుండా గ్రామ సభల్లో తీర్మానాలు చేయకుండా, అక్రమంగా చట్ట వ్యతిరేకం గా చేసిన చర్యలుఅంటూ . ఎంఎస్ఎంఈ పార్క్ లో ఎటువంటి కంపెనీలు పెడతారు,దానివలన ఇక్కడ నీరు,గాలి,నేల ధ్వని కాలుష్యం అలాగే పశు పక్షాదులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి,చర్చించకుండా ఇక్కడ ఎంఎస్ఎంఇ పార్క్ లు పెడతామనడం అన్యాయం అంటూ ఎంఎస్ఎంఇ పార్క్ ల వలన చుట్టుపక్కల 25 గ్రామాలు కలుషితం ద్వారా ప్రభావితం అయ్యే ప్రమాదం ఉంది అని ఫిర్యాదు చేసారు.అందువల్ల, తమరు దయ చేసి పైన తెలిపిన మొత్తం వ్యవహారం పై విచారణ జీ.ఓ నంబర్ 14 ను రద్దు చేసి మా భూములు మాకు అధికారికంగా బదిలీ చేయవలసినదిగా దరఖాస్తు చేసారు.

మరో 1,10,915 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ అక్షరాంధ్ర లక్ష్యం

కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలో మరో 1,10,915 మంది నిరక్షరా స్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ అక్షరాంధ్ర లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్ రామసుందర్ రెడ్డి స్పష్టం చేసారు. సోమవారం పీజీఆర్ఎస్ అనంతరం అక్షర వాచకం పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ, డిఆర్డిఎ ద్వారా 60,715 మంది, మెప్మా ద్వారా 12 వేల మనిషై మహిళలను, డ్వామా ద్వారా 38,200 మంది పురుషులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు నెలల్లో వంద గంటలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి నేషనల్ ఓపెన్ స్కూల్ ద్వారా ఎఫ్ఎల్&టి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరంచారు. ఆసక్తి గల నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్ సేథు మాధవన్, డిఆర్ఓ ఎస్ శ్రీనివాస మూర్తి, ఎస్డిసిలు వెంకటేశ్వర రావు, ఇ. మురళి, నూకరాజు, ప్రమీల గాంధీ, వయోజన విద్య నోడల్ అధికారి ఎ. వేణుగోపాల్, డిఆర్డిఎ, డ్వామా, మెప్మా పీడీలు శ్రీనివాస్, శారదా దేవి, చిట్టిరాజు, తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: చీపురుపల్లి మండలం జి అగ్ర హారం గ్రామంలో ఇనాం భూము లపై కొన్ని వందల సంవత్సరాల నుండి నేటి వరకు తమ సాగులో ఉన్నాయని తమ సాగు చేస్తున్న భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు వన్ బి లు ఇవ్వాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద చీపురుపల్లి జనసేన నాయకుడు విసినగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 1190 ఎకరాల విస్తీర్ణం గల భూమిని 375 మంది రైతులు ఈ భూమిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని గతంలో తోటపల్లి కాల్వకు గాను కొంత భూమిని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని కావున ప్రస్తుతం సాగులో ఉన్న భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. పాస్ పుస్తకాలు లేని కారణంగా తమకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జి. అగ్రహారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెంటాడలో స్వస్థ్ నారీ స్వశక్తీ పరివార్

విశాలాంధ్ర-మెంటాడ: మెంటాడ మండలం మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం "స్వస్థ్ నారీ-స్వశక్త్ పరివార్" అభియాన్ కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోకప్రియ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అక్టోబర్ 2 వరకు ప్రతి సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మహిళల ఆరోగ్యానికి, కుటుంబ సంక్షేమానికి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు, అంగన్వాడీ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో ఆరోగ్య సాక్షరతపై ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ జి.కల్పన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి హాజరైన 153మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, గుర్తించిన వ్యాధులకు తగిన మందులు అందజేశారు. రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, పోషణ అభియాన్, 'ఈట్ రైట్' సదుపాయాలు, తల్లి%-%బిడ్డ సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి స్కానింగ్, మానసిక వైద్య సేవలు, ఆయుష్ వైద్య సదుపాయాలు వంటి అనేక సేవలు ఈ అభియాన్‌లో భాగంగా అందుబాటులో ఉంచి నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సి.హెచ్.ఓ సత్యనారాయణ, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ స్వప్న గాయత్రి, డాక్టర్ యమున, ఆయుష్ డాక్టర్ మాధురి, ఏ.ఎన్.ఎమ్. సంతోషి, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తుల రద్దీతో కిటకిటలాడుతోన్న దేవాలయాలు

విశాలాంధ్ర-గుర్ల: గుర్ల, గుజ్జింగి వలస ఆలయంలో నవరాత్రి మహోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీతో కిటకిటలాడుతోంది. మాల ధారణ కోసం ఉదయం నుంచే భక్తులు భారీసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. మహిళలు యువతులు, చిన్నారులు పాల్గొని 'జై దుర్గమ్మ' నినాదాలతో వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చారు. పురోహితులు మంత్రోచ్చారణలు చేస్తూ మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. తల్లి దుర్గమ్మను దర్శించు కుంటే అన్ని కోరికలు నెరవేరతాయనే విశ్వాసంతో భక్తులు భక్తిపరవశంలో మాలలు ధరించారు గ్రామాలు, సమీప మండపాలు నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆలయానికి ఉత్సవ శోభను చేకూరుస్తున్నారు. ప్రతి ఏడాది కన్నా ఈసారి మరింతగా రద్దీ పెరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తల్లి దుర్గమ్మ ఆశీస్సులు పొందేందుకు వచ్చే తొమ్మిది రోజులపాటు భక్తులు నిరంతరం తరలివచ్చే అవకాశం ఉంది.

గరివిడిలో దుర్గాదేవి సామూహిక పూజలు

విశాలాంధ్ర-గరివిడి: ప్యాకర్స్ కాలనీ లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి సామూహిక పూజలు ఘనంగా జరుగుతున్నాయి. స్థానికులు ఏకతాటిపై కలిసి ఈ పూజలను నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక అలంకరణలతో దుర్గాదేవిని అలంకరించి, భక్తులంతా కలసి అర్చనలు చేస్తున్నారు.పూజా కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాతను స్తుతిస్తూ భక్తి గీతాలు ఆలపిస్తున్నారు. యువతులు, పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొని వాతా వరణాన్ని ఆధ్యాత్మికోత్సాహంతో నింపుతున్నారు. సమాజ ఐక్యతను ప్రతిబిం బించేలా ఈ సామూహిక పూజలుకాలనీలో జరుగుతున్నాయి. కాలనీలో పండుగ వాతావరణాన్ని సృష్టించారు.ప్యాకర్స్ కాలనీలో జరుగుతున్న ఈ సామూహిక దుర్గాదేవి పూజలు స్థానిక ప్రజల్లో భక్తి జ్వాలలు రగిలించడమే కాకుండా ఐక్యత, ఆధ్యాత్మికతకు నిదర్శనంగా నిలుస్తున్నారు.

దళిత మహిళను కులం పేరుతో దూషించిన బంటుపల్లి దివ్య ను తక్షణమే అరెస్ట్ చేయాలి

సిపిఐ జిల్లా సమితి సభ్యులు రాకొటి నాగమ్మ

విశాలాంధ్ర-బొబ్బిలి : దళిత మహిళను కులం పేరుతో దూషించి, మానసికంగా వేదించిన మహిళను పోలీసులు తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతూ తహశీల్దార్ ఎం శ్రీను సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు రాకొటి నాగమ్మ వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు రాకొటి నాగమ్మ మాట్లాడుతూ పోలీసులు కేసు నమోదు చేసి నేటి వరకు కులం పేరుతో అవమానం చేసి మానసికంగా వేదించిన జనసేన పార్టీ కార్యకర్త బంటుపల్లి దివ్య ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణం ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న బిగులు లక్ష్మి పై కులం పేరుతో దూషించిన జనసేన పార్టీ కార్యకర్త బంటుపల్లి దివ్య తక్షణమే అరెస్టు చేయాలని బాధిత దళిత మహిళ తనను కులం పేరుతో దూషించడమే కాక తరచూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని 13-09-2025 తేదీన బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని. కులం పేరుతో దూషించిన వ్యక్తి బంటుపల్లి దివ్య పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ ఇంతవరకు ఇంతవరకు అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటి ...? ని సంబంధిత పోలీసులను ప్రశ్నించారు.

బిఎస్ఎన్ఎల్ టవర్లకై స్థలం పరిశీలన

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలం లో మారుమూల పంచాయతీలైన కొండలావేరు కొర్లం గ్రామంల్లో బిఎస్ఎన్ఎల్ టవర్లు మంజూరు కావడం జరిగింది. మండలసర్వే ఖాధర్ వీఆర్వోలు బిఎస్ఎన్ఎల్ జెఈ కె.చంద్రశేఖర్ సచివాలయ పరిధిలో ఉన్న స్థలాలను బిఎస్ఎన్ఎల్ టవర్ల కోసం పరిశీలించడం జరిగింది. ఈ గ్రామాల్లో టవర్లు ఏర్పాటు చేయడం వలన ప్రజల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బూర్లే సురేష్ కుమార్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా కృషి జరపాలి

ఎంపీడీవో సురేష్

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ వారీగా ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనకు కృషి జరపాలని ఎంపీడీవో సురేష్ అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గొర్ల చీపురుపల్లి మండలాలకు సంబంధించిన సర్పంచులు కార్యదర్శులతో శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల వారీగా శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. పేదరికాన్ని నిర్మూలన తోపాటు అణగారిన కుటుంబాల ఆర్థిక ,సామాజిక స్థితిని పెంచడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. గ్రామాల వరీగా అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రజా ప్రతినిధులు సచివాలయ అధికారులు సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరగనున్న శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రేగిడి రెవిన్యూ పరిశీలకుడుగా కోటి గిరి అదనపు బాధ్యతలు



విశాలాంధ్ర -రేగిడి : విజయనగరం జిల్లా రేగిడి మండల రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం కోట గిరి, జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ, అదనపు బాధ్యతలుగా రెవెన్యూ పరిశీలకులుగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈ బాధ్యతలను నిర్వహించిన రవికుమార్ తన మాతృశాఖ గ్రామ రెవెన్యూ అధికారిగా చేరారు. కోట గిరి, తన కొత్త బాధ్యతలను స్వీకరించిన అనంతరం, అన్ని రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించి, ప్రజలకు సేవలందిస్తామన్నారు.

తుమ్మికపల్లిలోస్వస్థనారి స్వశక్తి పరివార్...



విశాలాంధ్ర-గజపతినగరం: మండలం లోని తుమ్మిక పల్లి గ్రామంలో సోమవారం స్వస్థనారి ససస్తే నారీ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసో త్సవాలు లోభాగంగా పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం. రాజేశ్వరి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు పోషకాహార స్టాల్ ను పెట్టి గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికల కు ఆహార అలవాట్లు గూర్చి వివరించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక పాల్గొని పోషకాహార స్టాల్ ను పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఎం సుభాషిని, జయలక్ష్మి, పైడి రాజు పోషక విలువలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు టి. జానకి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-మెంటాడ : విజయనగరం జిల్లాలో ఈ రోజు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో మెంటాడ మండలంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ అరుణకుమారి సూచించారు. ప్రజలు ఒక్క గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్లేటప్పుడు చంపావతి నది, చెరువులు, గెడ్డలు వంటి ప్రమాదకర మార్గాల గుండా ప్రయాణించరాదని ఆమె విజ్ఞప్తి చేశారు. వర్షాల తీవ్రత కారణంగా ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని అరుణకుమారి ప్రెస్‌నోట్ ద్వారా సూచించారు.

అసెంబ్లీ లో రోడ్ల సమస్యలపై గొంతెత్తిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: చిలకపాలెం నుంచి రాజాం, బాడంగి, రామభద్రపురం, బొబ్బిలి మీదుగా రాయగడ వరకు మంజూరైన రోడ్డు కోసం నిధులు మంజూరు చేయాలని, అదేవిధంగా బొబ్బిలి మార్కెట్లో రోడ్లు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని, రోడ్డు విస్తీర్ణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, ఇప్పటికే మాకు మంజూరు చేసిన పారాది వంతెన నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కు వీలైనంత త్వరగా నిధులు విడుదల చేయాలని, తద్వారా వారు పనులను త్వరితగతిన పూర్తి చేస్తారని, దానివలన ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం అవుతుందని ప్రభుత్వానికి తెలియజేశారు.

కాంట్రాక్ట్ దళారీ విధానం రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కాంట్రాక్ట్ దళారి విధానం రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం ఆనాడు బ్రిటిష్ వాళ్లు తెచ్చిన 10 గంటల పని దినాలను మరల నేడు ఆమోదించడం సిగ్గుచేటని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ అన్నారు. సోమవారం విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (మహారాజా ఆసుపత్రి) ముందు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ &వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ & ఏఐటీయూసీ విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి సూపరిండెంట్ డాక్టర్ అల్లు పద్మజకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న హాస్పటల్ శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లకు ప్రభుత్వ జీ.ఓ ల ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు దళారీ విధానం రద్దు చేయాలని, కార్మిక చట్ట ప్రకారం రావాల్సిన ఇ.పి.ఎఫ్.ఓ, ఈ,ఎస్,ఐ, సెలవులు మంజూరు చేయాలన్నారు, వర్కర్ల పై వేధింపులు ఆపాలనిలేకుంటే రానున్న కాలంలో నిరసన కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సంతపాలెంలో కబేలా స్థావరాలపై రెవిన్యూ ఉక్కుపాదం

విశాలాంధ్ర-కొత్తవలస : మూగజీవాలను అక్రమంగా కాబేలాకు తరలిస్తూ వాటిని చంపి ఎగుమతులకు పాల్పడి అక్రమార్జనకు పాల్పడుతున్న వారి ఆట కట్టించారు కొత్తవలస మండల రెవిన్యూ అధికారులు. మండలంలోని సంతపాలెం వద్ద సర్వే నంబరు 25/2 లోని సుమారు ఎకరా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కాబేలా కోసం పెద్ద షెడ్లు నిర్మించి పశువుల్ని చంపి మాంసాన్ని ఎగుమతులు చేస్తున్నారంటూ కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన పిర్యాదు పై ఎట్టకేలకు రెవిన్యూ సిబ్బంది స్పందించారు. కొత్తవలస తహసీల్దార్ పి.అప్పలరాజు ఆదేశాలమేరకు సోమవారం ఆర్.ఐ షణ్ముఖ్, విఆర్ఓలు రవీంద్ర, సుధీర్, వై.శ్రీను,రామానుజం జేసిబి సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. షెడ్లను సైతం పూర్తిగా తొలగించారు. తాజా చర్యలతో సంతపాలెం పశు కాబేలాకు బ్రేక్ పడిందనే సాంకేతాలు కనిపిస్తున్నాయి.



గుర్ల శాఖ గ్రంథాలయ ప్రహరీ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-గుర్ల: గుర్ల శాఖ గ్రంథాలయం ప్రహరీకి ఎంపిపి నిధులు రూ. 2లక్షలుతో నిర్మించన ప్రహరీని సోమవారం ఎంపిపి పొట్నూరు ప్రమీల, పొట్నూరు సన్యాసినాయుడు, కె.వి. సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ సీర అప్పలనాయుడు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రసాద్, సీతారాం, సూర్యనారాయణ వెంకటరమణ ,గుర్ల శాఖ గ్రంథాలయ అధికారి పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

సిరి సహస్ర రైసింగ్ పాలస్ లో శరన్నవరాత్రులు ప్రారంభం

శరన్నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజున పూజలు చేసిన జెడ్పీ చైర్మన్ కుమార్తె సిరమ్మ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శరన్న వరాత్రుల్లో భాగంగా మొదటి రోజున దుర్గాదేవిని నగరం లోని తన స్వగృహంమైన సిరిసహస్ర రైసింగ్ పాలస్ లోఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సీ. వీ. జిల్లా అధ్యక్షులు, మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) , కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ దుర్గాదేవిని నిలబెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దుర్గమ్మ తల్లి ఆశీస్సులు విజయనగరం జిల్లా ప్రజలపై ఉండాలని దుర్గమ్మ తల్లిని ఆమె ప్రార్థించారు.

నేటి నుంచి ఋషింగిలో దుర్గా నవరాతులు ప్రారంభం



విశాలాంధ్ర-వంగర : దసరాసందర్భంగా నేటినుంచి దుర్గాదేవి దసరా నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరవనున్నారు. మండలంలో రుషింగి గ్రామంలో వెలసిన దుర్గాదేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల ను ప్రముఖ సుప్రీం కోర్టు న్యాయ వాది ఎలకల రాజగోపాల్ రావు స్వయంగా ఉత్సవాలను ఎంతో వైభవంగా జరపనున్నారు.ఆయన ఆ గ్రామంలో ఈ దుర్గాదేవి ఆలయాన్ని స్వయంగా తన స్వంత నిధులతో గత 15 ఏళ్ల క్రితం నిర్మి ంచారు. నాటి నుండి ప్రతీఏడాది కూడా దసరా సందర్భంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరు పుతూ వస్తున్నారు.ప్రస్తుతం కూడా సోమవారం నుంచి ఉత్సవాలు ఘనం గా జరపటానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. నేటి22 నుండి వచ్చే నెల 2 వరకు నవరాత్రులు జరుగనున్నా యి. ఈ ఏడాది 11 అలంకారాల్లో దుర్గమ్మ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. భక్తులకు అన్న దానం జరుగుతుంది.అదేవిధంగా మండలంలో ఎం.సీతారాం పురంలో ఉత్సవాలు ప్రారంభం కాను న్నాయి. ఆగ్రామం లో దుర్గా దేవి ఆలయంను నిర్మించారు. నిర్వాహకులు ఉత్సవాలను జరప టానికి ఏర్పాట్లు పూర్తిచేశారు.

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE AT: ANAKAPALLI
M.O.P. 245/2025

Between:
Sri Addagarla Somaraju & another ...Petitioner
And
Sri Pasupuleti Nookaraju & 2 others ...Respondents

NOTICE

To,
R-1: Sri Pasupuleti Nookaraju, S/o. Late Nookaraju, (Driver) Hindu, aged 37 years, R/at Kasimkota Village & Mandal, Anakapalli District.
R-2: Teegala Gunna Mahalakshmi W/o. T.K. Venkateswarlu, R/at H.No.10-38, Kothavalasa Village, Vizianagaram District.

Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you for claiming compensation and the matter stands posted to **16-10-2025** for your notice & appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-10-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
CH. SUSEELA DEVI, Advocate
Visakhapatnam. **Cell: 96030 52257**

కొండంపేటలో గుంతల రహదారితో అవస్థలు

గ్రామస్తుల అవస్థలు వర్ణణాతీతం - మురుగునీటితో అవస్థలు

విశాలాంధ్ర-రాజాం: రాజాం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు, కొండంపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి దయనీయ స్థితిలో ఉండడంతో గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కాలనీ జంక్షన్ నుండి కొండంపేట గ్రామానికి చేరే ఈ రహదారి మొత్తం గుంతలతో నిండి పోవడంతో రాకపోకలు భయంకరంగా మారాయి. సాధారణ పరిస్థితుల్లోనే వాహనాలు నడపడం కష్టతరమైపోగా, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వెళ్ల దానికి కూడా వీలు లేక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పెద్దలు చెబుతున్నట్లు ఎప్పుడో కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఈ రహదారి వేసారు. ఆ తర్వాత ఎప్పుడూ పునరుద్ధరణకు నోచుకోలేదు. ప్రతి ఎన్నికల్లోనూ నేతలు రహదారి పనులు చేస్తామని వాగ్దానం చేసినా వాస్తవంలో పనులు ముట్టే దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే రహదారి వెంబడి ప్రతిరోజూ వంద లాది మంది ప్రజలు, విద్యార్థులు జిఎంఆర్ కేర్ హాస్పిటల్, జిఎంఆర్ కాలేజ్, పాఠశాలలకు వెళ్లాల్సి వస్తుంది. విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఈ రోడ్డే వినియోగించాల్సి రావడంతో గుంతల్లో పడిపోవడం, వాహనాలు దెబ్బతినడం, ప్రమాదాలు సంభవించడం వంటి ఇబ్బందులు ఎక్కువవుతున్నాయి. వర్షాకాలం వచ్చేసరికి ఈ రహదారి పూర్తిగా మురికినీటి తో నిండిపోతుంది. నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించకపోవడం, వాహనాలు తూలిపోవడం, పాదచారులు గాయపడటం తరచూ జరుగుతుందని గ్రామస్థులు వాపోతున్నారు.



మురుగునీటి నిల్వాలతో దుర్వాసన

అదేవిధంగా గ్రామంలోని అనేక వీధుల్లో మురికినీటి కాలువలు సరిగా లేకపోవడం వల్ల చెత్త నీరు ఇళ్ల వద్దే నిల్వావు తూ దుర్వాసనతో తీవ్ర అస్వచ్ఛత నెలకొం టోంది. చిన్నపిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలు అంతేలేకుండా ఉన్నాయి. కాని అధికారులెవరూ పట్టించు కోవడం లేదు. కనీస సౌకర్యాలకే ఈ పరిస్థితి అయితే ప్రజల ఆరోగ్యం ఎలా కాపాడు కుంటాం?" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు ఈ సమస్యలను పరిగణనలోకి తీసుకొని రహదారి పునర్నిర్మాణం, మురికినీటి కాలువల నిర్మాణం వంటి పనులు చేపడితేనే గ్రామ ప్రజలకు ఊరట కలుగుతుందని ప్రజలు

విశాలాంధ్ర విజయనగరం
పేజి : 2
మంగళవారం 23, సెప్టెంబర్ 2025

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తెర్లాం: విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం విజయనగరం జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ రామసుందర్ రెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్.దామోదర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీర్ఘకాలిక సమస్యల సాధనకై దశలవారి ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల , కార్మికుల ఉమ్మడి కార్యాచరణ కమిటీ సభ్యులు కోరారు. గత నాలుగైదు ఏళ్లుగా విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో విద్యుత్ సంస్థల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుంది అని తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరగుట, అన్ని సర్కిల్ ఆఫీసుకు మరియు జనరేటింగ్ స్టేషన్ ముందు భోజన విరామ సమయంలో ధర్నాలు చేయనున్నట్టు తెలిపారు.

కార్యక్రమంలో రీజనల్ సెక్రటరీ సురగాల లక్ష్మణరావు, బొబ్బిలి నియోజవర్గ విద్యుత్ డిపార్ట్మెంట్ ప్రెసిడెంట్ బోగి సూరి, సెక్రటరీ దేవుడు తదితరులు పాల్గొన్నారు.

నవదుర్గాదేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం

విశాలాంధ్ర-రాజాం : రాజాం పాత బస్టాండ్ ప్రాంగణంలో వెలసి ఉన్న శ్రీ నవదుర్గ అమ్మవారి ఆలయంలో సోమవారం శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుండే ఆలయ పరిసరాలు పూలతో, దీపాలతో ప్రత్యేకంగా అలంకరించబడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఆలయ అర్చకులు రామాయణం శ్రీనివాస శర్మ వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, శాంతి హెరామాలు నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త వానపల్లి నర్సింగరావు దంపతులు అమ్మవారికి మంగళారతి చేసి ప్రత్యేక పూజలు చేశారు. మొదటి రోజు అమ్మవారు కనకదుర్గమ్మ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యత

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రెడ్డి శంకరరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రజారోగ్యం ప్రభుత్వం బాధ్యత అని విజయనగరం పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు అన్నారు. ఐద్వా, పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనిల్ నిరుకొండ

ఆసుపత్రి వైద్య శిబ్బంది సహకారంతో ఎల్‌బిజి నగర్‌లో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యం రోజు రోజుకి దిగ జారి పోతోందన్నారు. ప్రభుత్వం పట్టించుకొని రాజారోగ్యం వృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అనిల్ నీరుకొండ ఆసుపత్రి వైద్య శిబ్బంది సహకారంతో దంత వైద్యం అందించారని, ఇది పేదలకి ఎంతో ఉపయోగపడిందని ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ అన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్. మణికంత ప్రొఫేసర్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సృజన, డాక్టర్ దీపక్, పట్టణ పౌరు సంక్షేమ సంఘం నాయకులు బి.రమణ, శ్రీను, యుఎస్.రవి కుమార్, సుధీర్, ఐద్వా నగర కార్యదర్శి వి.లక్ష్మి, కుమారి పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ శిక్షణ నైపుణ్యంపై బెల్ట్ టెస్ట్

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఉత్తరాంధ్ర బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థుల నైపుణ్యం బట్టి రిఫారిలచే గుర్తించి వారికి తగిన యూనివర్సల్ మార్షల్ ఆర్ట్స్ కరాటి పోటిల్లో బెల్ట్, సర్టిఫికెట్ కరాటే శిక్షకుడు బి.సిద్దు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు తమను తాము కాపాడకునేందుకు కరాటే నేర్చుకోవాలని ముఖ్యంగా బాలికలు నేర్చుకోవాలని తెలియజేశారు. యూనివర్సిటీ మార్షల్ ఆర్ట్స్ ,బెల్ట్ టెస్ట్ ,అనేది ఒక యూనివర్సిటీ లేదా కళాశాల అందించే మార్షల్ ఆర్ట్స్ ప్రోగ్రామ్‌లో విద్యార్థులు తమ నైపుణ్య స్థాయిని ప్రదర్శించి, ఉన్నత స్థాయి బెల్ట్ పొందడానికి నిర్వహించే ఒక పరీక్ష అని అన్నారు. ఈ పరీక్షలో వార్మప్, కిక్స్, బ్లాక్స్, కటాలు (ఫారమ్స్), కొన్నిసార్లు బోర్డ్ బ్రేకింగ్ వంటివి ఉంటాయని వివరించారు. విద్యార్థుల ఫిట్‌నెస్, పట్టుదల, నైపుణ్యాన్ని అంచనా వేయడం జరుగుతుందన్నారు. సరైన పౌష్టిక ఆహారం పరీక్షకు ముందు సరైన ఆహారం తీసుకోవడం ముఖ్యం అని వివరించారు.పరీక్ష సమయంలో ప్రశాంతంగా ఉండండి అని విద్యార్థులకు తెలియజేసారు.

పిజిఆర్ఎస్‌కు 240 వినతులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులకు సరియైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్ లో కలెక్టర్ ప్రజల నుండి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రతి రోజు లాగిన్ అయి అధికారులు వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని తెలిపారు. గడువు లోపలే వినతులకు సమాధానాలు పంపాలని, లేనియెడల సంబంధిత అధికారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం పిజిఆర్ఎస్ కు 240 వినతులు అందాయి. కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, విజయనగరం డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర రావు, ప్రమీల గాంధీ, మురళి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 240 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 106 వినతులు అందాయి. పంచాయతిశాఖకు 15, పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 28 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 09, విద్యా శాఖకు 02, హౌసింగ్ కు 02, వైద్య శాఖకు 11, విద్యుత్ శాఖకు 05 అందగా మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపశమనం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన జీఎస్టీ తగ్గింపు పేద మధ్య తరగతి వర్గ ప్రజలకు అనేక రకాలుగా ఉపశమనం కలిగిస్తుందని విజయనగరం బిజెపి సీనియర్ నాయకులు గుంటుబోయిన కూర్మారావు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో అప్పటి ప్రధాని వాజ్ పే య్ జీఎస్టీ అమల్లోకి తీసుకొద్దామని అనేక రాష్ట్ర ఆర్థిక మంత్రులతో కమిటీ వేసి, ఎట్టకేలకు 2017 జూలై 1 ప్రధాని నరేంద్ర మోడీ అమల్లోకి తీసుకొచ్చారన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ఈనెల 22 నుంచి అమలు అయ్యేలా ఎక్కువ మొత్తంలో జీఎస్టీ తగ్గింపు అమలు చేశారని. పిల్లల ఉజ్వల భవిష్యత్తు పొందాలంటే చదువుకోవాలని ఉద్దేశంతో వారి చదువుకి ఉపయోగపడే బుక్స్, పెన్సిల్,, పెన్, లబ్బర్ లాంటి స్టేషనరీ మీద జీరో పర్సెంట్ జీఎస్టీ చేశారన్నారు. మోటర్ వాహనాల కొనుగోలుపై 10000 నుండి15000 తగ్గుతుందని మహిళా గృహ పరికరాలు వస్తువుల మీద భారీగా తగ్గిందని ఆరోగ్య సంబంధించిన మందులు మీద కూడా చాలా వరకు తగ్గింది జిఎస్టి తగ్గింపు ప్రతి పేద మధ్యతరగతి వర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో మౌళిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సారిపల్లిలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం (డి.పి.టి.సి) ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంకు త్వరలో సుమారు 140మంది ట్రెయినీ కానిస్టేబుళ్ళు శిక్షణకు రానున్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌళిక వసతులనుత్వరితగతిన కల్పించాలని అధికారులను ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంకు త్వరలో 140మంది వరకు ట్రెయినీ కానిస్టేబుళ్ళు శిక్షణకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ శిక్షణ కూడా త్వరలో ప్రారంభం కానున్నట్లు, అందుకు అనుగుణంగా మౌళిక వసతులు

త్వరితగతిన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలోని తరగతి గదులను, కార్యాలయం, వంట గది, డైనింగు హాలు, స్టోరు రూం, వాష్ రూంలను, స్నానపు గదులను, మినరల్ వాటర్ ప్లాంట్, లైబ్రరీ, పరేడ్ గ్రౌండు, కంప్యూటరు ల్యాబ్, ఫైరింగు రేంజ్ లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. శిక్షణ కేంద్రంలో మంచాలు, పరుపులు, క్రీడా సామగ్రి, టేబుల్స్, కంప్యూటర్లు, ఫ్యానులను వినియోగంలోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. శిక్షణ కేంద్రంలో మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిపిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, ఎస్పీ సిఐ ఎ.వి.లీలారావు, భోగాపురం సిఐ జి.రామకృష్ణ, డి.పి.టి.సి. సిఐలు బి.లలిత, చంద్రశేఖర్, ఆర్ఎస్ఐ జి.గోపాల నాయుడు, ఎస్ఐలు గణేష్, విక్రం, రామగణేష్, దేవి మరియు ఇతర పోలీసు అధికారులు, డిపిటిసి అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలి: కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర -విజయనగరం: ప్రతి సోమవారం జరిగే పి జి ఆర్ ఎస్ మీద సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంతృప్తి స్థాయి క్రమంగా పెరగాలని ఆదేశించారు. జిల్లా స్థాయికి రావలసిన దరఖాస్తుదారులు మాత్రమే ఇక్కడికి ఇక్కడకు వచ్చేవిధంగా మండల స్థాయిలో సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవోలు, తాసిల్దార్లను ఆదేశించారు. మ్యూటేషన్, 1బి నమోదు, భూముల స్వరూపం (కొనుగోలు, వారసత్వం, ప్రభుత్వ భూమి మొదలైనవి) పై తాసిల్దార్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనవసరంగా సమస్యలను క్లిష్టతరం చేయకుండా, సులభతరం చేసి ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. మాజీ సైనికులకు కేటాయించిన భూములపై నిబంధనలు పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ రోజు పిజిఆర్ఎస్ కు ఎక్కువ శాతం రెవెన్యూ కు సంబంధించిన దరఖాస్తులే వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్ఓఆర్ రూల్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్న కలెక్టర్ భూములు, రికార్డుల విషయంలో తాసిల్దార్లు గార్డియన్లుగా వ్యవహరించాలని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజాసేవల విషయంలో ప్రజల సంతృప్తి స్థాయిని వచ్చే ఒక నెలలో కనీసం 10 శాతం పెంచే దిశగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. "ప్రజల సంతృప్తి పూర్ నుంచి ఫైర్‌కి, ఫైర్ నుంచి గుడ్ స్థాయికి క్రమంగా పెరగాలన్నారు. వారానికి కనీసం 2.5% వృద్ధి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, డిఆర్ఓ ఎస్. శ్రీనివాసమూర్తి, పి.జి.ఆర్.ఎస్ నోడల్ అధికారి మురళి, జిల్లా అధికారులు, వర్చువల్ విధానంలో ఆర్డీవోలు, మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, చట్ట పరిధిలో ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 31 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 8, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, మోసాలకు పాల్పడినట్లు 5, నగదు వ్యవహారాలకు సంబంధించి 1, ఇతర అంశాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాల్లో వాస్తవాలను గుర్తించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

పని గంటల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ 8గంటల పని దినాన్ని 13 గంటలకు పెంపు, మహిళలతో నైట్ షిఫ్ట్‌లో పనిచేయించుకోవడానికి అనుమతిస్తూ చేసిన చట్ట సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈరోజు జరుగుతున్న శాసనమండలిలో పని గంటల పెంపు తీర్మానాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్ష వైసిపి శాసనమండల సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాడు కార్మిక వర్గం పోరాడి 8 గంటల పని దినాన్ని సాధించుకున్నదని, ఆ అమరుల త్యాగానికి స్ఫూర్తిగానే యావత్ కార్మిక వర్గం మేడే జరుపుకుంటుందని, నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ 8 గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచిందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా పని గంటల పెంపు చట్ట సవరణ జరగలేదని, చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి మెప్పుకోసం ఈ రాష్ట్రంలో కార్మిక వర్గాన్ని యజమానులకు తాకట్టు పెట్టాలని చూస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. శాసనమండలిలో పని గంటల పెంపు తీర్మానాన్ని అడ్డుకోవాలని వైసిపి శాసన మండల సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే సురేష్ ,కోశాధికారి ఏ. జగన్మోహన్రావు, ఉపాధ్యక్షులు పి శంకర్రావు, యూఎస్ రవికుమార్ , బి సుధారాణి, బి సూర్యనారాయణ, నగర కార్యదర్శి బి రమణ, జిల్లా కమిటీ సభ్యులు బలసా శ్రీను, సుధీర్, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపును సందర్శించిన వలిరెడ్డి

విశాలాంధ్ర-చీపురుపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారి స్వసక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. జడ్పిటిసి ప్రతినిధి జిల్లా వైఎస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సోమవారం చీపురుపల్లి పట్టణం విజయకాలనీలో కూరాకుల కమ్యూనిటీ హాల్ వద్ద కర్లాం ప్రైమరీ హెల్త్ సెంటర్, ఐసిడిఎస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. కేంద్ర

ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారి స్వసక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలకు తనిఖీలు, బీపీ, షుగర్ ఉన్న వారికి కూడా తనిఖీలు క్యాన్సర్ స్క్రీనింగ్లు చేసి వారికి మొత్తానికి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య, కర్రోతు ప్రసాద్, మాజీ వార్డ్ మెంబర్ మల్లెంపూడి శ్రీను, ప్రభాత్ కుమార్, యమ్.శ్రీహరి, డబ్బాడ ఆనంద్, వెంకీ, ఐసిడిఎస్ పి.ఓ. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి ముగింపు ఉత్సవాలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణను విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ విగ్రహాన్ని చీపురుపల్లి పురవీధులలో

మేళ తాళాల మధ్య ఊరేగించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 4000 మంది వరకు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మారోజు చక్రధర్, కార్యదర్శి పట్నాని ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు, గౌరవాధ్యక్షుడు బోనుమద్ది ఆచారి పాల్గొన్నారు.

ప్రఖ్యాత శాస్త్రవేత్త మైఖేల్ ఫరడే జయంతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జేఎన్‌టీయూజివిలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగం ఆధ్వర్యంలో విద్యుత్,

విద్యుత్‌చుంబకత్వం తండ్రిగా పేరుగాంచిన ప్రఖ్యాత శాస్త్రవేత్త మైఖేల్ ఫరడే జయంతిని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, అతిథులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు ప్రధాన అతిథిగా ఎం.ఆర్.వి. రామణారావు, రిటైర్డ్ సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఏ పి ఈ పి డి సి ఎల్), సర్టిఫైడ్ ఎనర్జీ ఆడిటర్ హాజరయ్యారు. ఆయన "ఎనర్జీ మేనేజ్‌మెంట్"పై నిపుణుల ప్రసంగం అందించారు. తన ఉపన్యాసంలో మైఖేల్ ఫరడే చేసిన విద్యుత్, చుంబకత్వ రంగంలో అమోఘ కృషిని గుర్తుచేసుకుంటూ విద్యార్థులు ఆవిష్కరణా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. జె.నాగరాజు విద్యార్థులను శాస్త్రీయ పరిశోధన, సరికొత్త ఆవిష్కరణల వైపు ప్రేరేపించారు. కార్యక్రమ విజయానికి విభాగాధిపతి డా. వి. ఎస్.వకులా పర్యవేక్షణ చేయగా, కన్వీనర్ డా. ఎ.పద్మజ సమన్వయం చేశారు.

పశు సంవర్ధక సంచాలకులుగా డా. మురళీ కృష్ణ

విశాలాంధ్ర-విజయనగరం, కంటోన్మెంట్: జిల్లా పశుసంవర్ధక శాఖ నూతన సంయుక్త సంచకులుగా డాక్టర్ కె.మురళీకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బీమవరం నుండి బదిలీ పై విజయనగరం వచ్చారు.

జిల్లా రైతులు అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో రైతులకు అందించే సేవల కోసం డీసీసీబీకు సహకారం అందించాలని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున కోరారు. సోమవారం విజయవాడలో ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డిను కలిసి జిల్లాలో రైతులు సమస్యలుపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఇచ్చే పంట రుణాలు కోసం అదనంగా జిల్లాకు ఫైనాన్సు మంజూరు చేయాలని అభ్యర్థించాను. ప్రస్తుతం 5% ఉన్న జనరల్ బ్యాంకింగ్ లిమిట్‌ను అదనంగా మరో 5% పెంచాలని కోరటం జరిగింది. జిల్లాలో రైతుల అభివృద్ధి దిశగా ఇంకా అనేక నూతన కార్యక్రమాలు చేపట్టేందుకు సహకరించాలని కిమిడి నాగార్జున వినతి పత్రం ఇవ్వటం జరిగిందని తెలియజేశారు.

పనిగంటల పెంపు బిల్లును ఆమోదించడం తగదు

విశాలాంధ్ర-గరివిడి: పని గంటలను ఎనిమిది నుండి పది గంటలకు పెంచే బిల్లును అసెంబ్లీలో ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గరివిడి తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.గౌరీనాయుడు, జయ విశ్వనాథరాజు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు కంది రామారావు, కాంట్రాక్టర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.చంద్రరావు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ పని గంటల పెంపుతో కార్మికుల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అన్యాయ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, కార్మికుల హక్కుల రక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు

విశాలాంధ్ర-తెర్లాం: భాగంగా తెర్లాం మండలం రంగప్పవలస, అప్పలంపేట, కొల్లివలస గ్రామాలలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ జె.నరేంద్ర కుమార్, డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు శనపతి రాము, గురవాన సూర్యనారాయణ, పెద్దలు, పాడి రైతులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఆర్‌పేటలో దుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రారంభం

విశాలాంధ్ర - జామి: మండలంలోని అన్నంరాజుపేటలో ప్రతీఏటా అత్యంత వైభవంగా శ్రీదుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రులును నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈఏడాది సైతం శ్రీదుర్గాదేవి ఆలయంలో అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించారు. ఆలయవ్యవస్థాపక ధర్మకర్త, ఎఆర్‌పేట పిఎసిఎస్ అధ్యక్షుడు ఎన్నింటి అప్పలరాజు, మాజీ సర్పంచ్ ఎన్నింటి మంగ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ నవరాత్రులు 9రోజులూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసామని తెలిపారు.

రైతులకు యూరియా ఇబ్బంది లేకుండా చూస్తున్నాం

మండల వ్యవసాయాధికారిణి ఎం.పూర్ణిమ

విశాలాంధ్ర-జామి: మండలంలోని ప్రస్తుతం యూరియా రైతులకు ఎంతో అవసరమై ఉందని, దీనికి సంభందించి ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన విదంగా సరఫరా చేస్తున్నామని మండల వ్యవసాయాధికారిణి ఎం.పూర్ణిమ తెలిపారు. సోమవారం ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ మండలంలోని ఈఏడాది 5,310 హెక్టార్లులో వరి సాగు చేస్తున్నారని తెలిపారు. వారికి ఇప్పటికే మొదటి విడత, రెండవ విడత యూరియాను అందించడం జరిగిందన్నారు. మండలంలోని రైతుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికారులకు తగిన ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. ఈనేపథ్యంలో మంగళవారం జామిలో 24 టన్నులను, జాగరంలో 12 టన్నులను, వెన్నెలో 12 టన్నుల యూరియాను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

త్వరలో మరిన్ని గ్రామాలలో రేతుసేవాకేంద్రాల ద్వారా ఎరువులను అందజేస్తామని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఇప్పటికే 670 మె.టన్నుల యూరియాను రైతులకు అందజేయడం జరిగిందన్నారు. యూరియా కొరత లేకుండా చూస్తున్నామన్నారు.

తాగునీటి బోర్లు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో గల జరజాపుపేట హౌసింగ్ బోర్డు కాలనీలో త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం త్రాగు నీటి బోరులు రెండు మంజూరు చేయాలని సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో నగర పంచాయతీ వైఎస్ చైర్మన్,

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సముద్రపు రామారావు కౌన్సిల్ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. హౌసింగ్ బోర్డు కాలనీలో త్రాగు నీటి సమస్య వలన ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు రావడంలేదని, నీటి కొరత తీవ్రంగా ఉందని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రెండు బోరులు మంజూరు చేయాలని కోరారు. ఇదే విషయం జె.సికి ఎండార్స్మెంట్ చేయగా, పై విషయం జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి హౌసింగ్ పి.డి.ని, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ.ని పిలిపించుకొని వెంటనే హౌసింగ్ కాలనీలో త్రాగు నీటి బోరు వేయుటకు ప్రస్తుత ఎస్. ఎస్.ఆర్ రేట్స్ ప్రకారము టెండర్‌కు వెను వెంటనే పిలవమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ17, 18 ,19 కౌన్సిలర్ ప్రతినిధులు మద్దిల వాసు, నల్లి శ్రీను, తూమ్ము నారాయణమూర్తి, శివప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపల్ గ్రీవెన్స్‌కు రెండు వినతులు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పలువురు నుండి రెండు వినతులు వచ్చాయి. విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ పల్లి నల్లనయ్య ఈ మేరకు వినతులను స్వీకరించారు. ఇంజనీరింగ్, ప్రణాళిక విభాగాలకు ఒక్కొక్క వినతి పత్రం అందాయి. ఆయా వినతులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత విభాగాధిపతులకు కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినతులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు అలాగే దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో మండపాలు వద్ద ప్లాస్టిక్ రహితంగా ఉంచాలన్నారు ప్రసాద వితరణ వంటివి చేపట్టే సమయంలో ప్రత్యేకమైన డస్ట్ బిన్లను వినియోగించాలన్నారు అక్టోబర్ రెండో తేదీ నుండి నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని విక్రయాలను చేపట్టరాదని అన్నారు అలాగే విచ్చలవిడిగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయరాదన్నారు ఫ్లెక్సీలో ఏర్పాటు విషయంలో తప్పనిసరిగా నగరపాలక సంస్థ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖలో మార్పులు తీసుకు రావాలి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : రాష్ట్రంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్

శాఖలో మౌలికమైన మార్పులు తీసుకు రావాలని రాష్ట్ర స్టాంప్స్ మరియూ రిజిస్ట్రేషన్ శాఖ ఐజి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్‌ని రాష్ట్ర పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. సోమవారం రాష్ట్ర ఐజిగా బాధ్యతలు తీసుకున్న అంబెద్కర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అనంతరం భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ పరిపాలనలో డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్‌కి ప్రత్యేక శైలి ఉందని ఆయన పనిచేసిన ప్రతి చోట బడుగు బలహీన వర్గాలకు చేరువలో పరిపాలన అందిస్తారని అన్నారు.

రాజాం 'విజేత' కోచింగ్ సెంటర్ విజయోత్సవ సంబరాలు

మెగా డీఎస్సీ 2025లో రికార్డు స్థాయి ఫలితాలు

విశాలాంధ్ర-రాజాం: ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో (మెగా డీఎస్సీ-2025) రాజాం 'విజేత' కోచింగ్ సెంటర్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. విద్యా రంగంలో క్రమశిక్షణ, కృషి, నిబద్ధతతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ వచ్చిన ఈ సంస్థ నుండి 150-200 మంది అభ్యర్థులు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించడం గర్వించదగిన విజయంగా నిలిచింది. ఈ సందర్భంగా విజయోత్సవ కార్యక్రమం రాజాం విజేత కోచింగ్ సెంటర్ ఆవరణలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా రాజాం మున్సిపల్ కమిషనర్ జె. రామప్పలనాయుడు, టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. అశోక్ కుమార్ హాజరై విజయవంతమైన అభ్యర్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ %-% "ఇలాంటి విజయాలు రాజాం ప్రతిష్ఠను పెంచడమే కాకుండా, విద్యార్థులకు మరిన్ని అవకాశాలు సృష్టిస్తాయి. కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ఈ విజయాలు మరోసారి నిరూపించాయి" అని పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ - "విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, మాస్టర్ల అంకితభావం కలిసివచ్చిన ఫలితమే ఈ విజయం. భవిష్యత్తులో మరింత మంది ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు 'విజేత' నుండి తయారుకావడమే మా లక్ష్యం" అన్నారు. ఈ విజయానికి ముఖ్య కారణంగా నిలిచిన అప్పలరాజు మాష్టారు శ్రమను అందరూ ప్రత్యేకంగా గుర్తించారు. విద్యార్థులకి పాఠాలు చెప్పడం మాత్రమే కాకుండా, వారికి ఆత్మవిశ్వాసం కలిగించేలా ప్రతి దశలో వక్కన నిలిచారు. 'విజేత' విజేతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ - "కష్టపడితే ఫలితం తప్పక వస్తుంది. ఈ సెంటర్ ఇచ్చిన దిశా నిర్దేశం లేకపోతే ఈ విజయం సాధ్యం కాదు" అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఉపాధ్యా యునికి, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. రాజాం నుండి ఇంత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు వెలువడటం స్థానిక ప్రజలకు గర్వకారణమని పేర్కొ న్నారు. సమాజానికి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులను తయారు చేయడమే 'విజేత' కోచింగ్ సెంటర్ యొక్క ధ్యేయం అని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలను సాధిస్తామని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

నిత్యవసర సరుకు సక్రమంగా పంపిణీ చేయాలి

తాసిల్దార్ అజు రఫీ జాన్

విశాలాంధ్ర-రామభద్రపురం: గ్రామాలలో రేషన్ షాప్ డీలర్లు ప్రజలకు సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని తాసిల్దార్ అజు రఫీ జాన్ అన్నారు. సోమవారము తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డీలర్లను ఉద్దేశించి మాట్లాడారు. స్మార్ట్ కార్డ్స్ ఎంతవరకు పంపిణీ చేశార లేదో రా తీశారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉండిపోతే వారికి పంపిణీ చేయాలని సూచించారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారి కార్డ్స్ భద్రంగా ఉంచాలని అన్నారు. సరుకులు పంపిణీ చేసేటప్పుడు ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా పారదర్శకంగా రేషన్ దారులకు ఇవ్వాలని సూచించారు. వృద్ధులు వికలాంగులు ఎవరైనా ఉంటే వారి ఇంటి వద్దకు వెళ్లి సరుకులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డి టి సాయి కృష్ణ, రేషన్ షావు డీలర్లు పాల్గొన్నారు.

ఇష్టకామేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: పట్టణ శివారు సారిక గ్రామంలోని శ్రీ ఇష్టకామేశ్వరి అనుగ్రహ పీఠంలో దేవీనవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్రహ్మశ్రీ శ్రీరంగం సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని బాలాత్రిపురసుందరిగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో రుత్వికులు చండీహోమాన్ని నిర్వహించగా, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా చిట్టెళ్ళ సత్యహిరణ్మయి సీతాకళ్యాణం హరికథను వినిపించారు. ఈ సందర్భంగా వైయోలిన్ వాయిద్యంతో ఎం.వి. కామేశ్వరరావు, మృదంగంపై వారణాసి సుందరరామయ్య సహకరించారు. దేవస్థాన ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయి, ఉత్సవ వాతావరణం నెలకొంది.

భక్తి పారవశ్యంతో శరన్నవరాత్రులు

విశాలాంధ్ర- విజయ నగరం, కంటోన్మెంట్: దసరా ఉత్సవాలు సందర్భంగా శరన్నవరాత్రులు సోమవారం ప్రారంభమయ్యాయి. నగరంలో పలు చోట్ల కార్మికులు వివిధ రూపాలతో కూడిన ప్రతిమలను ఏర్పాటు చేశారు. నగరంలో 50వ డివిజన్ వైఎస్ఆర్ నగర్లో ఆటో కార్మికులు పెట్టిన ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సాక్ష్యాత్తు అమ్మవారు దిగివచ్చినట్లు రూపం ఉండటంతో భక్తులు పరవశించిపోయారు. ఇదే ప్రాంగణంలో నాగదేవత ప్రతిమ చూపురులను ఆకట్టుకుంది. అన్ని మతాల వాళ్ళు ఈ శరన్నవరాత్రుల్లో పాల్గొని వేడుకగా జరుపుకోవడం ఇక్కడి ప్రత్యేకత.

స్వస్థ్ నారీ సశక్తి పరివార్ వైద్య శిబిరాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. డాక్టర్ దయానా

విశాలాంధ్ర-వంగర: మహిళల కోసం రూపొందించిన స్వస్థ్ నారీ సశక్త పరివార్ అభియాన్ వైద్య శిబిరాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వంగర డాక్టర్ సుస్మితా దయానా కోరారు. సోమవారం మండలంలో సంగాం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్థ్ నారీ సశక్త పరివార్ అభియాన్ వైద్య శిబిరం ప్రధాని మోదీ మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం మహిళల అదృష్టమని ఆమె వెల్లడించారు. మహిళలు కోసం అవసరమైన అన్నిరకాల వైద్య పరీక్షలు ఇటువంటి వైద్య శిబిరాల్లో చేయించుకొని అవసరం ఉన్న వైద్య చికిత్సలు ఉచితంగా అందిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈవైద్య శిబిరంలో మహిళలకు, చిన్నారులకు వివిధ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, చికిత్సను వైద్యాధికారులు అందజేశారు. దీర్ఘకాలిక వ్యాదులపై క్యాన్సర్,క్షయవ్యాధి, రక్తహీనత, సెకిల్ఎనీమియా, గర్భిణీమానశిక రుగ్మతలు, తదితరఅన్ని పరీక్షలునిర్వహించినట్లు డాక్టర్ దయానా వెల్లడించారు. రోగాల ముందస్తు గుర్తింపు, నివారణ, ప్రధానచర్యలు, ఆరోగ్య సంరక్షణపైప్రత్యేకకార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేశారు. సాధారణవ్యాధులు, క్యాన్సర్, రక్తహీనత, క్షయ, సికిల్ సెల్ వ్యాధులతో పాటు తల్లుల ఆరోగ్య పరిక్షల నిర్వహణచేశామన్నారు. కార్యక్రమంలో వైద్య శాఖ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.